GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 249 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 09-2025 | పేజీలు : 3

# రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏకం కావాలి



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రజాభవన్‌లో ఎంపీలతో సమావేశం





**టి మీడియా, మార్చి 8,హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ప్రజాభవన్‌లో ఎంపీలతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయంలో చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్లు వివరించారు. బీఆర్ఎస్? నిర్లక్ష్యంగా వ్యవహరించింది . రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నించినట్లు వెల్లడించారు. ఐనప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక పథకాలకు కేంద్ర సహకారం అందట్లేదని తెలిపారు. రాష్ట్రానికి లబ్ధి చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అడ్జర్న్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని వారికి సైతం బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. సమావేశానికి హాజరుకాని బీజేపీ, బీఆర్ఎస్ : ప్రజాభవన్?లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్? ఓవైసీ హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం వద్ద పలు పెండింగ్?లో ఉన్న అంశాలపై చర్చ జరిగింది. కాగా ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్ర మంత్రులు కిషన్?రెడ్డి, బండి సంజయ్?లను ఈ సమావేశానికి హాజరు కావాలని భట్టి విక్రమార్క ఇంతకు ముందే ప్రత్యేకంగా ఆహ్వానించారు. అయితే ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఖరైనటువంటి కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని వారు ఉపముఖ్యమంత్రికి భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. పార్లమెంట్ సమావేశాలు జరిగేటప్పుడు కూడా దిల్లీలో రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం నుంచి, స్టేట్? స్పెషల్? రిప్రజెంటేటివ్ కార్యాలయం నుంచి ప్రత్యేకంగా పార్లమెంట్ సభ్యులందరికీ ఒక సెక్రటేరియట్? అసిస్టెన్స్? ఏర్పాటు చేస్తాం.

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏయే కార్యక్రమాల్ని కేంద్ర ప్రభుత్వం నుంచి అడిగాం. ఏయే మంత్రిత్వ శాఖల్లో ఎక్కడ ఏమేం పెండింగ్?లో ఉన్నాయనే సమగ్ర సమాచారాన్ని అంశాలతో సహా వారికి అందించే విధంగా ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే ఆదేశించి ఉన్నారు. ఏయే అంశాలు లేవనెత్తాల్సినేది విపులంగా బుక్‌లెట్ తయారుచేశాం"- భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి

## అదానీ, అంబాలనీలతో మహిళలు పోటీ

- ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి
- ఐలమ్మ మహిళా వర్సిటీపనులకు శంకుస్థాపన

**టి మీడియా, మార్చి 8,హైదరాబాద్ బ్యూరో :**

: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వ్యాపారరంగంలో అదానీ, అంబానీలతో రాష్ట్ర మహిళలు పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతున్నామని ప్రకటించారు. చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ. 550కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన : హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులను ఆయన ప్రారంభించారు. మొత్తం రూ. 550 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఇవాళ యూనివర్సిటీకి వచ్చిన ముఖ్యమంత్రి ప్రధాన భవంతిలోని దర్బార్‌హాల్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అంతర్జాతీయ వర్సిటీలతో పోటీ పడాలి : ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ వర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ వర్సిటీలతో పోటీపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం వస్తే నిరూపించుకుంటున్నారని, వారిని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు రాణించాలంటే వారు ముందు వారు చదువు కోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళల అభివృద్ధి కోసమే స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 ఎలక్ట్రిక్ బస్సులు కొని ఆర్టీసీకి ఇస్తున్నాం. ప్రభుత్వానికి సోలార్ విద్యుత్ సరఫరా చేసే విధంగా మహిళా సంఘాలతో ఒప్పందాలు చేసుకున్నాం, అదానీ, అంబానీలతో మహిళలు పోటీ పడే విధంగా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం" - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## గతంలో వద్దని చెప్పాను

- ఇప్పుడు చెబుతున్నా
- సీఎం చంద్రబాబు

**టి మీడియా, మార్చి 8,మార్కాపురం :**



ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా మార్కాపురంలో పర్యటించారు. అక్కడ నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని సీఎం ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన శక్తి యాప్‌ను చంద్రబాబు ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను చంద్రబాబు అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆడవారు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలని చెప్పారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.
సవాళ్లను ఎదుర్కొని మెప్మా, డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలు రాజకీయాలను శాసించే స్థాయికి వచ్చారని చెప్పారు. స్త్రీలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆడవారు వ్యాపారాల్లో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నామని వివరించారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చానని ప్రతీ గ్రామంలో అరకు కాఫీ ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలని వెల్లడించారు. ఇది మరో స్టార్‌బక్స్ కావాలని చంద్రబాబు

మిగతా 3లో..

## నెలకు రూ.2500లు

- త్వరలో కొత్త స్కీం ప్రారంభం
- ముఖ్యమంత్రి రేఖా గుప్తా

**టి మీడియా, మార్చి 8,ఢిల్లీ :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ఢిల్లీ మహిళలకు ముఖ్యమంత్రి రేఖా గుప్తా శుభవార్త చెప్పారు. పేద మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సహాయం అందించే 'మహిళా సమృద్ధి' పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకానికి ఆమోదం లభించిందని తెలిపారు. ఈ పథకం కోసం బడ్జెట్?లో రూ. 5,100 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. మహిళా సమృద్ధి యోజన అమలు కోసం తన నేతృత్వంలో కమిటీ ఏర్పాటు అయినట్లు ముఖ్యమంత్రి రేఖా గుప్తా తెలిపారు. ఈ కమిటీలో సీనియర్ మంత్రులు ఆశిశ్? సూద్, పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్ర కూడా భాగం అయినట్లు వెల్లడించారు. త్వరలో దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, వెబ్? పోర్టల్? కూడా లాంచ్? చేస్తామని మీడియా సమావేశంలో సీఎం చెప్పారు. పేద మహిళలకు ప్రతి నెల రూ. 2500 ఆర్థిక చేస్తామని ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హామీ ఇచ్చింది. ఆమ్? ఆద్మీ పార్టీ ఇచ్చిన రూ. 2,100 కంటే ఎక్కువగా ఆర్థిక సాయం ప్రకటించింది. ప్రచారంలో దీన్ని కీలక అస్త్రంగా మార్చుకుంది కమలదళం. దీంతో పాటు ఇతర హామీలు కూడా బీజేపీకి కలిసివచ్చాయి. ఢిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 48 స్థానాలను కైవసం చేసుకుని ఘటన విజయం సాధించింది. 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై అధికారం చేజిక్కించుకుంది. మరోవైపు, మూడు పర్యాయాలు

మిగతా 3లో..

## ఇజ్రాయెల్ టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్

3లో..

## మతమార్పిడిలు చేస్తే ఉరిశిక్ష

మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్

3లో..

## ఆ ఆఖరి 50 మీటర్లు యమ డేంజర్

- రెస్క్యూ ఆపరేషన్‌కు రోబోలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 8, నాగర్ కర్నూల్ :**



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 14 కిలోమీటర్లలో చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఆటంకాలు ఎదురవుతున్నాయని, అక్కడ తవ్వకాలు చేపడితే రెస్క్యూ బృందాలకు సైతం ప్రమాదం పొంచి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి అన్నారు. వారికి ప్రమాదం పొంచి ఉన్నందున రోబోల సాయం తీసుకుంటామని స్పష్టం చేశారు. సొరంగంలో చిక్కుకున్న 8 మంది ఆచూకీ కనిపెట్టేందుకు కొనసాగుతున్న చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఉత్తమ్?కుమార్? రెడ్డి, దేశంలోనే సొరంగాల్లో ఈ తరహా క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదని అన్నారు. అందుకే దేశవ్యాప్తంగా సొరంగాల నిర్మాణాలు, సహాయ చర్యల్లో పాల్గొన్న నిపుణుల సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో 13.950 కిలోమీటర్ల వరకూ సహాయక బృందాలు వెళ్లగలుగుతున్నాయని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టడం ప్రమాదకరంగా మారిందని చెప్పారు. అందుకే అక్కడ సహాయ చర్యలు చేపట్టేందుకు రేపటి నుంచి రోబోలను వినియోగించనున్నట్లు చెప్పారు.

### కార్మిక కుటుంబాలకు అండగా

కేరళ నుంచి వచ్చిన జాగిలాలతో అన్వేషిస్తే సొరంగంలో ఒకే చోట ముగ్గురు ఉన్నట్లుగా కొన్ని ప్రాంతాలు గుర్తించామని తెలిపారు. ప్రమాదంలో చిక్కుకుని

మిగతా 3లో..

## లేట్‌గా చెబితే ఎలా...

- నెక్స్ట్ టైమ్ త్వరగా చెప్పండి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**టి మీడియా, మార్చి 8,హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఎంపీల సమావేశానికి బీజేపీ హాజరు కావడం లేదని కేంద్రమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ఎంపీల సమావేశానికి మీరు పంపిన ఆహ్వాన పత్రం అందిందని, మీ ఆహ్వానానికి ధన్యవాదాలని లేఖలో పేర్కొన్నారు. ప్రాధాన్యత కలిగిన ఇలాంటి సమావేశాల్లో కీలకమైన అంశాలపై అర్థవంతమైన చర్చ జరిగేందుకు కనీస సమయం అవసరమనే విషయం మీకు తెలిసిందేనన్నారు. బీజేపీ ఎంపీలందరికీ శుక్రవారం రాత్రి ఆలస్యంగా ఈ సమాచారం అందిందని, నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కారణంగా తమ ఎంపీలందరికీ వారి వారి నియోజకవర్గాల్లో ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమాల్లో

మిగతా 3లో..



# శ్రీరంగనాథ ఆలయంలో శ్రమదానం

• ఎస్పీ రావుల గిరిధర్



**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**

ఆలయాలు,ప్రార్థన స్థలాల పవిత్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ రావుల గిరిజన వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ ఆలయాన్ని సందర్శించి, పోలీసు సిబ్బంది, నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ సభ్యులు , ఆలయ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుడి గోపురాలు, ప్రార్థన స్థలాలు, మన వారసత్వ సంపదలని పేర్కొన్నారు. దాదాపు నాలుగు వందల సంవత్సరాల చారిత్రక నేపథ్యం గల శ్రీరంగాపురం శ్రీరంగనాథ ఆలయాన్ని వనపర్తి సంస్థాన పాలకులు అష్ట భాష బహిరీ గోపాలరావు, నిర్మించగా రాణి శంకరమ్మ మరింత అభివృద్ధి పరిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రకృతి సిద్ధంగా ఎంతో ఆహ్లాదకర వాతావరణం, పెద్ద జలాశయం, అద్భుత శిల్ప సంపద గల ఈ ఆలయం వనపర్తి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పర్యాటక కేంద్రంగా వెలుగొందు తుందని ఆయన అన్నారు.త్వరలో రథోత్సవం, జాతర జరగబోతున్న ఈ ఆలయ క్షేత్రాన్ని భక్తులతో పాటు గ్రామస్తులు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆలయ పవిత్రతను కాపాడాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. దాదాపు నాలుగు గంటల పాటు పోలీసుసిబ్బంది, ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాల ఆవరణంలో ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ , విస్తరాకులు వివిధ వ్యర్థాలను ఆయన శ్రమదానం చేసి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ. నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, రాజశేఖర్. కార్తీక్. కళ్యాణ్. అంజి. అరవింద్ . ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్యకేసు సాక్షుల వరస చావులు

• ఇప్పటి దాకా ఆరుగురు మృతి
• ఒకే రీతిన ప్రాణాలు కోల్పోతున్నారు!



**టి మీడియా, మార్చి 8, విజయవాడ బ్యూరో:**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సినిమా క్రైమ్?ను తలపిస్తోంది. ఈ కేసుకు సంబంధించిన కీలక సాక్షులు, అనుమానితులు ఒకరి తర్వాత ఒకరుగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటి వరకు ఒకరిద్దరు కాదు, ఏకంగా ఆరుగురు మరణించారు. వీరందరి మరణాలు ఒకే రీతిన ఉండడం, అవన్నీ సహజ మరణాలుగానే రిపోర్టు అవుతుండడం అనుమానాలకు తావిస్తోంది.తాజాగా ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న అనుమానాస్పద స్థితిలో మరణించడం, తన తండ్రికి అందించిన వైద్య చికిత్సపై అనుమానాలు ఉన్నాయని రంగన్న కొడుకు కాంతారావు ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ మరణాల వెనక సందేహాలు మరింతగా బలపడుతున్నాయి. వివేకా హత్య కేసు నిందితులే ఈ చావుల వెనక ఉన్నారనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో, ఈ మరణాలన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

**నారాయణయాదవ్( జగన్ డ్రైవర్ )**

వివేకా అంత్యక్రియలకు హాజరయ్యేందుకు జగన్, భారతి రెడ్డి హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గం ద్వారా పులివెందులకు వచ్చారు. అప్పుడు వారి వాహనాన్ని నడిపిన నారాయణ 2019 డిసెంబరులో చనిపోయారు. అనారోగ్యంతో మరణించాడని ప్రచారం జరిగింది. రాష్ట్ర పోలీసుల సిట్ ఎంక్వైరీ వేగం అందుకుంటున్న సమయంలో నారాయణ మరణించడం అనుమానాలకు తావిచ్చింది.హైదరాబాద్ నుంచి పులివెందుల వరకు సాగిన ప్రయాణంలో జగన్, భారతి, అవినాష్‌రెడ్డి తదితరుల మధ్య వివేకా మరణానికి సంబంధించిన ఫోన్ సంభాషణలు జరిగాయని, కారు నడుపుతున్న నారాయణ యాదవ్ అవి విన్నారనే కంప్లైంట్స్ ఉన్నాయి. దీంతో ఆయన్ను కీలక సాక్షిగా విచారించాల్సి ఉంది. అయితే, విచారణకు పిలవకముందే అతను మరణించడం అనేక అనుమానాలకు తావిచ్చింది.

**బి.రంగన్న( వాచ్‌మన్)**

వాచ్‌మన్ బి.రంగన్న వివేకా ఇంటి వద్ద కాపలా ఉండేవాడు. ఆ రోజు వివేకా హత్యలో పాల్గొన్న వారిని ఆయన ప్రత్యక్షంగా చూశారు. అంతేకాదు షేక్ దస్తగిరి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకరరెడ్డి, సునీల్ యాదవ్ ఈ హత్య చేసినట్టు మేజిస్ట్రేట్ ముందు, సీబీఐ ముందు వాంగ్మూలం కూడా ఇచ్చారు. రంగన్న వాంగ్మూలం తర్వాతనే అవినాష్‌రెడ్డి, శివశంకరరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరుల ప్రమేయం వెలుగు చూసింది. ఈ హత్య గురించి బయటకు చెబితే చంపేస్తానంటూ గంగిరెడ్డి తనను బెదిరించారని కూడా రంగన్న వాంగ్మూలం ఇచ్చారు.ఆ విధంగా హత్య కేసులో అత్యంత కీలకంగా ఉన్న సాక్షి రంగన్న 2 రోజుల క్రితం అనుమానాస్పదంగా మరణించారు. తొలుత అస్వస్థతకు గురయ్యారని పులివెందుల దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. తన తండ్రికి గతేడాది కాలికి గాయమైందని, పులివెందుల, కడప, హైదరాబాద్, తిరుపతి ఇలా ఎన్ని ఆసుపత్రులు తిప్పినా తగ్గలేదు. తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స వివరాలు అడిగితే పోలీసులు ఇవ్వలేదు. ఆ ట్రీట్?మెంట్?పైన తమకు అనుమానాలున్నాయని రంగన్న భార్య, కొడుకు కాంతారావు ఆరోపిస్తున్నారు.

**కల్లూరి గంగాధర్‌రెడ్డి( కీలక సాక్షి)**

హత్య కేసులో ముఖ్యమైన సాక్షుల్లో కల్లూరు గంగాధర్‌రెడ్డి (40) ఒకరు. ఆయన 2022 జూన్‌లో చనిపోయారు. అనారోగ్యంతో మరణించారని అప్పట్లో ప్రచారం జరిగింది. హత్య కేసు దర్యాప్తు కోసం %జదీ×% బృందాలు పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం, వైఎస్ అవినాష్‌రెడ్డి ఇళ్లు, వివేకానందరెడ్డి నివాసం, ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి పరిసరాల్లో సోదాలు నిర్వహించారు. ఇది జరిగిన వెంటనే గంగాధర్‌రెడ్డి సందేహాస్పద స్థితిలో మరణించారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అభివృది

• జిల్లా ఎస్పీరావుల గిరిధర్



**టీ మీడియా, మార్చి 8,వనపర్తి బ్యూరో:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎస్పీ మహిళ పోలీసు అధికారులకు, సిబ్బందికి ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మహిళా పోలీసు అధికారులు , సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు.మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పి ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, షీ టీమ్ ఎస్సై, అంజద్, శిక్షణ ఎస్సైలు, హిమబిందు, దివ్యశ్రీ,, భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, సిబ్బంది, మహిళ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవం

**టి మీడియా, మార్చి 8,హయత్‌నగర్ క్రైమ్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని ఇన్స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మహిళలు విద్య,వైద్య,క్రీడా రంగాలలో రాణించడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు.ఆడపిల్ల అంటే.'ఆడే'ఉండిపోవాలా..ఫలానా పనికే పరిమితం కావాలా..కట్టుబాట్ల బందిఖానాలో బందీఅయిపోవాలా..ఎవరన్నారు....నేటి మన ధైర్య లక్ష్మి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొంతమంది వనితల విజయగాథలు,వివిధ రంగాల పురోగతిలోవెన్నెముఖగా నిలుస్తున్న మహిళల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,మార్చి 8,గోదావరిఖని :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం లింగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సామాజిక సేవకులు నిమ్మరాజుల రవి,రజిని ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమాజసేవలో తమ వంతు పాత్ర పోషిస్తున్న ఉత్తమ మహిళలు అయినటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్, ఉపాధి హామీకి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్, రేషన్ డీలర్, వివో సంఘాల అధ్యక్షులు, గంగపుత్ర మహిళా మత్స్య సహకార సొసైటీ అధ్యక్ష కార్యదర్శులను, గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించి సీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో అరుణ, పెద్దపల్లి మంజుల, గంగారపు వనజ, శ్యామకూరి,రమాదేవి, ఇరికిల్ల పద్మ, పల్లికొండ కళ్యాణి, జాడి జ్యోతి, పల్లికొండ రాజమ్మ, నిట్టూరి బూదమ్మ,ఇరికిల్ల గట్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు

**టి మీడియా,మార్చి 8,రామగుండం క్రైమ్:**

మహిళా మాతృమూర్తులు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన గోదావరిఖని 1 టౌన్ అధికారులు. మహిళల యొక్క గొప్పతనం గురించి మహిళలు యొక్క జీవనశైలి వారి యొక్క ఔన్నత్యము వారు చేస్తున్న సేవలు వారి ఆత్మ ధైర్యం సమాజంలో వారికున్న గొప్పతనం గురించి తెలియజేస్తూ వారిని పోలీస్ డిపార్ట్మెంట్ పరంగా కూడా గౌరవించాలి అని వారు డిపార్ట్మెంట్లో ప్రజలకు సేవ చేస్తూ అదే విధంగా కుటుంబాన్ని కూడా నడిపిస్తూ ఎంతో గౌరవంతో ముందుకు పోతున్న పోలీస్ మహిళా మండలి అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ శనివారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్సైలు సోనియా, ఓబులమ్మ కానిస్టేబుల్స్ జ్యోతి, ప్రవల్లిక, రచన, కృష్ణవేణి లను చిరు సత్కారంతో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, సీఐ 2 రవీందర్ ఎస్సైలు రమేష్, భూమేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, మార్చి 8, మేడ్చల్:**



సైబరాబాద్ కమిషనర్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవం వేడుకలు జరిపారు విధులు రాసినటువంటి మహిళా సిబ్బందిని శాలువాతో మెమెండో తో సత్కరించడం జరిగింది అలాగే హౌస్ కీపింగ్ మహిళలకు చీరలతో చీరలు బహుమతిగా అందజేశారు ఈ సందర్భంగా మహిళల పట్ల గౌరవంగా మెదలాలని ప్రతి పురుషుడు మహిళలను గౌరవించిన రోజు సమాజంలో శాంతి విరాజిల్లుతుందని ఈ సందర్భంగా జీడిమెట్ల ఇన్స్పెక్టర్ కనకయ్య మాట్లాడుతూ తల్లిగా భార్యగా చెల్లిగా కూతురుగా ఉంటూ ఎన్నో రకాల విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళను గౌరవించాల్సిన అవసరం ఎంత అయిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఐ గడ్డం మల్లేష్ తో పాటు ఎస్సైలు పోలీస్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## దవఖానలో మహిళా దినోత్సవం

**టీ మీడియా ,మార్చి 8, మక్తల్ :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, మహిళా దినోత్సవం సందర్భంగా మక్తల్ నియోజకవర్గం ఆడబిడ్డలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో మహిళా డాక్టర్లకు %ద% స్టాఫ్ నర్సులకు %ద% శానిటేషన్ వర్కర్స్ కు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది, , తెలంగాణ తల్లి స్ఫూర్తిగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నేడు ప్రారంభిస్తున్నారు, ఇట్టి సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు %ద% సివిల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**



కీ"శే శ్రీ ఓరుగంటి ఓరుగంటి విజయకుమార్ శర్మ (తెలుగు పండిత్) 5వ వర్ధంతి సందర్భంగా నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అదివారం రక్తదాన శిబిరం కంచిరావుపల్లిలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయకుమార్ శర్మ (భార్య) సతీమణి హేమలత పాల్గొనడం జరిగింది. హేమలత మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా ముందుకు వచ్చి వారి జ్ఞాపకార్థం బ్లడ్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ కలిసి 30 యూనిట్ల రక్తదానం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ రాధ యాదగిరి ,నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్, ఎల్లారెడ్డి , సునీత , శివ , మహేష్ , కమార్ , అశోక్ , వినోద్ విద్యార్థిని విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.

## ఉన్నతాధికారులతో సమావేశం

**టీ మీడియా ,మార్చి 8, మక్తల్ :**



మక్తల్ ఎంపిడిఓ కార్యాలయంలో ముందస్తుగా వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి. ఈ వేసవిలో నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే ముఖ్యనాయకుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర

• మాజీ మంత్రిసింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**

మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ మాజీమంత్రి సింగిరెడ్డి.వాసంతి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా మహిళలతో కలసి ఉత్సవాలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్ధులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బి.ఆర్.ఎస్ మాజీ మహిళా ప్రజాప్రతినిధులను వాసంతి సన్మానించారు. మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డి వృద్ధులకు స్వయంగా వడ్డించి భోజనాలు ఏర్పాటు చేసారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలి అని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.మహిళల నాయకులు డాక్టర్.నిర్మల, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ,నందిమ ల్ల.శారద,ప్రమీలమ్మ, సుదర్శనమ్మ, మణెమ్మ, శివమ్మ,ఈశ్వరమ్మ, గోవిందమ్మ,షేమిం మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు.రైతు బంధు,రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానావస్థలు పడుతున్నారని అన్నారు.రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య, ఉంగ్లమ్.అలేఖ్య,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి ,జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,వనం.రాములు,రాళ్ళ.కృష్ణయ్య,కృష్ణా నాయక్, రఘుపతి రెడ్డి, మాణిక్యం,దిలీప్ రెడ్డి,జగన్నాథం నాయుడు,గంధం.పరంజ్యోతి,చిట్యాల.రాము,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్, బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుక

• ముఖ్య తిథులుగా కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 8, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్టింగ్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మేడ్చల్ –మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర సెక్రటరీ రఫియా బేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ నాయకులు ఎండి జాకీర్, మహిళ అధ్యక్షురాలు సుజాత, జెస్సి , ఆగమయ్య, రేణుక రెడ్డి, అశ్విని, మాధవి రెడ్డి, హైమావతి, లతా, సంగీత, ఈశ్వర్, నాగార్జున రావు, మమత, తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ లీగ్స్ పోటీలను ప్రారంభించిన వాకిటి శ్రీధర్

**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**



నారమ్మ నర్సిరెడ్డి శంకరమ్మ బాదం పాండు స్మారక బ్యాడ్మింటన్ పోటీలులి పోటీలను తిలకించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ గత 23 సంవస్థారాల నుండి ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి పురుషుల షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు స్థానిక సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ముమ్మరంగా జరుగుతున్న బ్యాట్మెంటన్ పోటీలను రెండో రోజు మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తిలకించి క్రీడాకారులను అభినందించడం జరిగింది. గత 22 సంవత్సరాలుగా సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నారమ్మ నర్సిరెడ్డి శంకరమ్మ పేరు మీద ఈ పోటీలను నిర్వహించడం గర్వ కారణం అన్నారు. ఈ సంవత్సరం మిత్రుడు బాదం పాండు అకాల మరణం చెందడంతో నర్సిరెడ్డి శంకరమ్మ పాటు బాదం పాండు స్మారక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ తో పాటు అధ్యక్షులు సత్యశిలారెడ్డి , జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, ఆవుల రమేష్ , దామోదర్ రెడ్డి, బాదం నరసింహ, తిమ్మారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, సూర రవీందర్, గోవిందు, రాందాస్, రవి చందర్, మనీ బలరాం , నాగరాజు, శ్రవణ్, నారాయణరెడ్డి ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# శ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**



వనపర్తి విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పురాణ చారిత్రక కాలలలో మహిళలు తమ సంతానాన్ని రాజనీతిజ్ఞులుగా, మహాయోధులుగా తీర్చిదిద్దిన విధానాన్ని వివరించారు.నేడు తల్లిదండ్రులు పిల్లల్ని గారాబం చేస్తూ చెడు అలవాట్లకు కారకులవుతున్న విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు.పిల్లల్ని మంచి సంస్కార వంతులుగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లులపైనే ఉందని ఎస్పీ పేర్కొన్నారు.అరవై మందికి పైగా మహిళలను ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తిరుపతయ్య, యాదగిరి, బ్రహ్మచారి , బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ, గణేష్,నరసింహ,భాస్కర్,రవి,గిరిరాజాచారి, గోపి, మాజీ కౌన్సిలర్స్ అలివేలమ్మ,జ్యోతి,కల్పన,సుకన్య,సువర్ణదేవి,సుజాత, శారద తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సమావేశం విజయవంతం



**టీ మీడియా , మార్చి 8, మంథని :**

మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం శనివారం మంథనిలో జరిగింది. సమావేశానికి డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.సమావేశంలో డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యవర్గకమిటీతో పాటుకమాన్పూర్, ముత్తారం,రామగిరి, మంథని పాత్రికేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ నాలుగు మండలాల సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ప్రెస్ క్లబ్ విధి విధానాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ రాజకీయాలకు,కులాలకు, మతాలకు,వర్గాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను వార్తలుగా మలిచి ప్రజల కోణం నుంచి అందిస్తుందని అన్నారు. అలాగే పాత్రికేయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు.పాత్రికేయులపై అక్రమ కేసులు నమోదు చేస్తే వాటిని ఎత్తి వేసే వరకు న్యాయపోరాటం చేస్తుందని అన్నారు.పాత్రికేయులు విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైతే వారికి,వారి కుటుంబాలకు ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, బొల్లవరం విజయనంద రావు,ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్,సహాయ కార్యదర్శి లు మాదరబోయిన కిషన్,మాటేటి కుమార్, కోశాధికారి గడిపల్లి అజయ్ కార్యవర్గ సభ్యులతో పాటు నాలుగు మండలాలకు చెందిన సుమారు 40 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఆర్కెపిలో మహిళా దినోత్సవ సంబరాలు

**టీ మీడియా, మార్చి 8, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా వివేక్ యువసేన నాయకుల ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్ సి హెచ్ పి సింగరేణి మహిళా కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అలాగే ఆర్కెపి బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దన్ సింగ్,మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళలకు ఆటపాటల పోటీలు నిర్వహించడం జరిగింది.అనంతరం గెలిచిన మహిళలకు బహుమతులు ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివేక్ యువసేన పట్టణ నాయకులు పాల రాజయ్య, బంగారు ప్రసాద్,వేల్పుల సత్యనారాయణ,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి,శ్రీలత,వేముల సరస్వతి, అశోక్,సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్,వైద్య శ్రీనివాస్,ముద్దసాని శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# మతమార్పిడిలు చేస్తే ఉరిశిక్ష

- మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్



**టి మీడియా, మార్చి 8,ఢిల్లీ :**
మైనర్లపై అత్యాచారాలకు శిక్ష విధించినట్లే, బాలికలను బలవంతంగా మతం మార్చిన వారికి ఉరిశిక్ష విధించేలా త్వరలోనే చట్టాన్ని తీసుకొస్తామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. మత స్వేచ్ఛ చట్టంలోనే ఉరిశిక్ష నిబంధన ఉంటుందని తెలిపారు. భోపాల్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో పాల్గొన్న ఆయన అతివలపై నేరాలకు పాల్పడేవారి పట్ల తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా తన కార్యాలయ నిర్వహణను సీఎం మోహన్ యాదవ్ వనితలకు అప్పగించారు.

**కఠినంగా వ్యవహరిస్తాం**
అక్రమ మతమార్పిడుల వెనుక ఉన్నవారిని కూడా తమ ప్రభుత్వం విడిచిపెట్టదని మోహన్ యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు. దుష్ట ఆచారాలు, తప్పుడు వ్యవహారాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆడబిడ్డల రక్షణ, ఆత్మ గౌరవానికి అంకితమై ఉందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

భోపాల్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం అందించే పథకం 'లాడ్లీ బెహ్నా యోజన' కింద 1.27 కోట్లకు పైగా లబ్దిదారుల ఖాతాల్లోకి రూ.1,552.73 కోట్లను డిజిటల్‌గా బదిలీ చేశారు. అంతేకాదు ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ పథకం కింద 26 లక్షలకు పైగా లబ్దిదారులకు రూ.55.95 కోట్ల గ్రాంట్‌ను బదిలీ చేశారు. ఈ పథకం కింద నెలకు సిలిండర్‌కు రూ.450 సబ్సిడీ అందిస్తారు.

**ఖండించిన కాంగ్రెస్**
ఎంపీ సీఎం మోహన్ యాదవ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. బీజేపీ ప్రభుత్వం ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకుందని ఆరోపించింది. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో అమల్లో ఉన్న చట్టం ప్రకారం బలవంతపు మత మార్పిడికి పాల్పడితే 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తారు.

# ఎస్సారెస్పీ కాల్వలోకి దూసుకెళ్లిన కారు

- కుమారుడు, కుమార్తె సహా తండ్రి మృతి



**టీ మీడియా, మార్చి 8, సంగెం :**
వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామం వద్ద ఎస్?ఆర్?ఎస్?పీ కాల్వలో పడిన కారు ఘటనలో ముగ్గురు మృతి చెందారు. భార్య, భర్త తమ ఇద్దరు పిల్లలతో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, భర్త మరణించగా, భార్య స్థానికుల సాయంతో బయటపడింది. బాధితులు ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లికి చెందిన కుటుంబంగా గుర్తించారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మేచరాజుపల్లికి చెందిన సోమారపు ప్రవీణ్(34) తన భార్య కృష్ణవేణి, కుమార్తె చైత్ర సాయి(4), కుమారుడు ఆర్యవర్ధన్ సాయి(5)తో కలిసి హనుమకొండ నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్‌కు గుండెనొప్పి వచ్చింది. దీంతో చికిత్స కోసం తిరిగి వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా నొప్పి ఎక్కువైంది. ఈ క్రమంలోనే కారు అదుపు తప్పి ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది.స్థానికుల సాయంతో కృష్ణవేణి బయటపడింది. అప్పటికే కుమారుడు మృతి చెందగా, అతని మృతదేహాన్ని బయటకు తీశారు. కారుతో సహా ప్రవీణ్, చైత్ర సాయి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. నీటి ప్రవాహాన్ని తగ్గించిన పోలీసులు, గజ ఈతగాళ్ల సాయంతో కారుతో సహా కొట్టుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయిని గుర్తించారు. జేసీబీ సాయంతో కారును బయటకు తీసుకొచ్చారు. కారులో చిక్కుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయి మృతదేహాలను గుర్తించారు. భర్త, కుమార్తె, కుమారుడు మృతితో కృష్ణవేణి కన్నీటి పర్యంతమైంది.



# జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత

**టీ మీడియా, మార్చి 8,వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన న్యాయమూర్తి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. నేటి లోక్ అదాలత్ ఏడు బెంచ్ ల ద్వారా మొత్తం 6,266 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు. వాటిలో 2,663 క్రిమినల్ కేసులు కాగా, 8 సివిల్ కేసులు, 3,595 ప్రీ లిటిగేషన్ కేసులో ఉన్నట్లు చెప్పారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి రవి కుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వై జానకి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.



## దళితవాడలో మహిళా దినోత్సవం

**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**
వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం వనపర్తి పట్టణం 21 వ వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆధ్వర్యంలో దళితవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డు కర్రెమ్మ గుడి దగ్గర మహిళా కమిటీ హాల్ లో శనివారం రోజు 21 వ వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు మహిళా సంఘాల అర్పిలు అందరు కలిసి మహిళలకు శాలువాలు కప్పి కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాట్లాడుతూమహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## మహిళ దినోత్సవ వేడుకలు

**టీ. మీడియా ,మార్చి 8, మంథని :**
మహిళలు సమాజానికి ఆధారమని ఖానాపూర్ గ్రామ యువ నాయకులు పుట్ట సుధాకర్ పేర్కొన్నారు. శనివారం మంథని మండలం ఖానాపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో పుట్ట సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అమ్మకుంటి లక్ష్మి, ఏఎన్ఎం స్వప్న, ఆశా కార్యకర్త జంజర్ల రాజేశ్వరి, పోస్ట్ విమెన్ రజిత, అంగన్వాడి ఆయా పుట్ట రజిత, మధ్యాహ్నం భోజనం కార్మికురాలు తోట ఓదమ్మ, పాఠశాల సిబ్బంది పుష్పలతలను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం పుట్ట సుధాకర్ మాట్లాడుతూ..... మహిళ లేనిదే మనుగడ లేదని, మహిళలే సమాజానికి ఆధారమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఘన సన్మానం

**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**
మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళల దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు సన్మానం చేయడం జరిగింది. మున్నూరు కాపు అధ్యక్షులు బండారు లావణ్య, ఉపాధ్యక్షులు బండారు సునీతా రాణి, టౌన్ అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి (మాజీ కౌన్సిలర్) ఉపాధ్యక్షురాలు వాలం వసంత (మాజీ కౌన్సిలర్) బండారి మహేశ్వరి, పోతుల శ్రీలత వారి ఆధ్వర్యంలో మున్నూరు కాపు మహిళలకు సన్మానం చేయడం జరిగింది. చాలా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది.



## మహిళా దినోత్సవం సంబరాలు

**టీ మీడియా, మార్చి 8, వనపర్తి బ్యూరో :**
మహిళలు మహిళా దినోత్సవం రోజు మాత్రమే గౌరవింపడం కాదు ప్రతిరోజు గౌరవంగా బ్రతకడం ఆడపిల్లను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎస్సీ బాలికల వసతి గృహంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రాల రమేష్ మాట్లాడుతూ. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు తమ గ్రామానికి ఈ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థినీలకు స్వీట్లు పంపిణీ చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేసి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాడను పద్మ, కమలమ్మ, లక్ష్మి, జగన్, మోహన్ పాల్గొన్నారు .

# ప్రెస్ క్లబ్ కమిటీ రద్దు

- తాత్కాలిక కమిటీ ఏర్పాటు
- కన్వీనర్ గా ఇదినూరి సారంగరావు



**టీ మీడియా, మార్చి 08, రామకృష్ణాపూర్:**
ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి కమిటీ ఫిబ్రవరితో కాలపరిమితి ముగియడంతో ఆ కమిటీనీ రద్దు చేస్తున్నట్లు కమిటీ ముఖ్య సలహాదారు ఈదునూరి సారంగరావు తెలిపారు.సంవత్సర కాలంగా కమిటీని ఏకతాటిపై నడిపించిన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారులకు వారి సేవలను గుర్తించి సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.కమిటీని ముందుకు కొనసాగే విధంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పిఎస్టీలు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన కమిటీ ఏర్పాటు అయ్యేంతవరకు సలహాదారు ఆధ్వర్యంలో అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో కన్వీనర్ గా ఈదునూరి సారంగారావు,సభ్యులుగా అరేల్లి గోపికృష్ణ,నాంపల్లి గట్టయ్య,బండ అమర్నాథ్ రెడ్డి,ఎన్.శ్రీనాథ్ లనుకేక్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ ఏర్పాటు అయ్యేవరకు ఈ కమిటీ కొనసాగుతుందని,అప్పటి వరకు ప్రతి సభ్యుడు సహకరించాలని కోరారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ,మార్చి 8 ,కొత్తకోట :**



వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కొత్తకోట పట్టణం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా , భగవద్గీత పారాయణం, అమ్మవారి అష్టోత్రం, ఆటపాటలు, మహిళలకు సన్మానం, ఆటపాటల్లో గెలుపొందిన వారికి బహుమతి కార్యక్రమం ఘనంగా నిర్వహించిన మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ పాల్గొన్నారు .

## పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, మార్చ్ 8, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆర్కెపి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఆఫీసర్స్ ను, మహిళా కానిస్టేబుల్ లను ఎస్సై రాజశేఖర్ ఘనంగా శాలువాలతో, పూల గుచ్చాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం అనేది కత్తిమీదసాము లాంటిదని, ఎన్నోరకాల సవాళ్లు వస్తాయని వాటన్ని%శీ%టిని నైపుణ్యంతో అదగమిస్తూ,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ,బాధితులకు న్యాయం జరిగేలా అనునిత్యం అందుబాటులో ఉంటూ, సమర్థవంతంగా విధులను నిర్వహిస్తున్న మహిళ ఆఫీసర్స్ ను , మహిళా సిబ్బందిని సత్కరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై లలిత,రజిత, మహిళా కానిస్టేబుల్స్ స్వాతి,రమ్య శ్రీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెలకు రూ.2500లు

(మొదటిపేజీ తరువాయి...)
అధికారంలో ఉన్న ఆప్? 22 సీట్లతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది.

**విజయం లో మహిళలే కీలకం!'**
ఈ విషయమై దిల్లీ మహిళలకు అభినందనలు తెలిపారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా. మహిళా సమృద్ధి పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ పథకంతో దిల్లీలో మహిళా సాధికారత కోసం అడుగులు పడినట్లు చెప్పారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంలో మహిళలు పాత్ర పోషించారని అన్నారు. దేశ రాజధానిలో మహిళల మద్దతు లేకుండా విజయం సాధ్యం అయ్యేది కాదని నడ్డా చెప్పారు.

## ఆ ఆఖరి 50 మీటర్లు యమ డేంజర్

(మొదటిపేజీ తరువాయి...)
ఆచూకీ తెలియకుండా పోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. డీవాటరింగ్, డీసిల్టింగ్ కొనసాగుతుందని వివరించారు. 11వ తేదీన సమీక్ష అనంతరం మరో ప్రకటన విడుదల చేస్తామన్నారు.
ఈ క్రమంలో రెండు మూడు రోజులుగా జరుగుతున్న సహాయక చర్యల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. టన్నెల్? వద్ద ఏర్పాటు చేసిన టీబీఎం నమూనాను మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి పరిశీలించారు. ప్రమాద సమయంలో 8 మంది ఎక్కడ చిక్కుకుని ఉంటారని వారిని వెలికి తీయడం ఎలా అన్న అంశంపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్మికులను బయటకు తీసుకొచ్చే ప్రణాళికను కల్నల్? పరీక్షిత్? మెహ్రా మంత్రికి వివరించారు.

## గతంలో వద్దని చెప్పాను

(మొదటిపేజీ తరువాయి...)
అన్నారు.ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. స్త్రీలు ఆదాయం ఆర్జించాలని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాం. డ్వాక్రా సంఘాల ద్వారా నారీమణులు ఆర్థికంగా ఎదిగారు. ఉద్యోగాలు చేస్తున్న దంపతుల్లో 90 శాతం మహిళల జీతమే ఎక్కువ ఉంది. అతివలకు వ్యాపార లక్షణాలు నేర్పిస్తాం శిక్షణ ఇస్తాం." – చంద్రబాబు, ముఖ్యమంత్రి'మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది. ఒకప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఆడవారికి కండక్టర్ ఉద్యోగాలు ఇచ్చాం. స్త్రీలు ముందుకొస్తే ఆర్టీసీ బస్సు డ్రైవర్లు కూడా అవుతారు. ఈ ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తాం. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా నారీమణులు ఎదగాలి. నేను రాజకీయాల్లో ఉండటం డబ్బు సంపాదించలేకపోయాను. భువనేశ్వరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారు నాకు కూడా డబ్బులిచ్చే స్థాయికి భువనేశ్వరి ఎదిగారు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఉత్తర భారతంలో ఒక్కొక్కరు ముగ్గురు సంతానం కలిగి ఉంటారు. దక్షిణభారతదేశంలో తక్కువ మంది సంతానాన్ని కంటున్నారు. దక్షిణ భారతదేశంలో కొందరు సంతానం కనడానికి అసలు ఇష్టపడలేదు. సంతానం కనకపోతే భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవు. గతంలో అధిక సంతానం వద్దని చెప్పాను ఇప్పుడు పిల్లలను కనాలని చెబుతున్నా. దేశం కోసం గతంలో అలా చెప్పాల్సి వచ్చింది ప్రస్తుతం పరిస్థితులు మారాయని' చంద్రబాబు తెలిపారు.ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇద్దరు పిల్లలకే ప్రసూతి సెలవులు ఇస్తున్నారని చెప్పారు. కానీ ఇప్పటి నుంచి ఎన్నిసార్లు పిల్లలను కన్నా ప్రసూతి సెలవులు ఇవ్వనున్నట్లు వివరించారు. వాటితో ఇతర ప్రయోజనాలను కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు.

## జాతీయ లోక్ అదాలత్

**టీ మీడియా ,మార్చి 8 ,మంథని:**



మంథని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి మూల స్వాతి గౌడ్,ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ బి.అనురాధ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుకె. రఘోత్తంరెడ్డి, ఎపిపిసందీప్, ఎజిపి,బి. ఆంజనేయులు, సి.ఐ.లు బి.రాజు,ప్రసాద్ రావు,ఎస్.ఐ.లు.దేగ రమేష్,పి.చంద్ర కుమార్, గోపతి నరేష్,కోట్టె ప్రసాద్, న్యాయవాదులు యు.సుబాష్,డి.విజయ్ కుమార్,శశిభూషణ్ కాచె,బాగ్య,రాచెర్ల రాజేందర్ లు పాల్గొన్నారు,ఈ సంద్భంగ రాజీ మార్గం ద్వార పలు కేసులు పరిష్కారించారు. మొత్తం కేసులు 650, రూపాయలు17,46,060/–జరి మానాలు వసూలు చేశారు.

# ఇజ్రాయెల్ టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్

- హెూమ్‌స్టే యజమానిపై అత్యాచారం



**టి మీడియా, మార్చి 8,కొప్పళ :**
ఇజ్రాయెల్‌కు చెందిన 27 ఏళ్ల యువతితో పాటు ఆమెతో ఉన్న హెూమ్‌స్టే యజమానిపై ముగ్గురు దుండగులు సామూహిక అత్యాచారం చేశారు. వారితో పాటు వచ్చిన మరో ముగ్గురు పర్యటకులను కాలువలోకి నెట్టేశారు. అందులో ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మూడో వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఘటన కర్ణాటకలోని కొప్పళ జిల్లా గంగావతిలో జరిగింది.ఫిర్యాదులో హెూం స్టే ఆపరేటర్? తెలిపిన వివరాల ప్రకారం– ఇజ్రాయెల్ యువతి, అమెరికాకు చెందిన డేనియల్, నాసిక్‌కు చెందిన పంకజ్, ఒడిశాకు చెందిన డిబాస్ ఆనెగుందిలోని అంబికా నాయక్ హెూంస్టేలో బసచేశారు. గురువారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో వీరంతా సణాపుర చెరువు సమీపంలోని రంగాపుర గంగమ్మ గుడివద్ద సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలో ముగ్గురు దుండగులు మోటార్? సైకిల్?పై వచ్చి పెట్రోల్ ఎక్కడ దొరుకుతుందని హెూం స్టే ఆపరేటర్?ను అడిగారు. దగ్గర్లో ఎక్కడా పెట్రోల్ పంప్ లేదని ఆమె సమాధానం చెప్పింది. సనాపుర్? నుంచి తెచ్చుకోవచ్చని తెలిపింది. అనంతరం నిందితులు ఆమెను రూ.100 అడిగారు.వారెవరరో హెూం స్టే ఆపరేటర్?కు తెలియనందున తన వద్ద డబ్బులు లేవని చెప్పింది. అయినా వినని దండుగులు డబ్బులు ఇవ్వమని పట్టుబట్టారు. ఇంతలో ఒడిశాకు చెందిన టూరిస్ట్? నిందితులకు రూ.20 ఇచ్చాడు. ఆ తర్వాత కూడా నిందితులు టూరిస్టులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం రాళ్లతో తల పగులగొడతామని బెదిరించారు.డబ్బులు ఇవ్వడానికి టూరిస్ట్? బృందం నిరాకరించేసరికి, కన్నడ–తెలుగు మాట్లాడే ఓ నిందితుడు దుర్భాషలాడాడు. అనంతరం హెూం స్టే ఆపరేటర్, ఇజ్రాయెలీ టూరిస్ట్?పై నిందితులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ముగ్గురు పురుష టూరిస్ట్?లను కాలువలోకి తోసేశారు. ఘటన జరిగిన తర్వాత నిందితులు మోటార్? సైకిల్?పై పరారయ్యారు.

**తీవ్రంగా కొట్టి అత్యాచారం**
తనను ఒక నిందితుడు పక్కకు లాగి, దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని ఎఫ్?ఐఆర్?లో బాధితురాలు హెూం స్టే ఆపరేటర్? పేర్కొంది. మరో ఇద్దరు అత్యాచారం చేశారని చెప్పింది. అంతేకాకుండా తన బ్యాగు, రెండు మొబైల్? ఫోన్?లు, రూ.9500 నగదు దొంగిలించారని తెలిపింది. ఇజ్రాయెలీ టూరిస్ట్?పై కూడా అలాగే అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పింది.డాగ్ స్క్వాడ్ సహా ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలాన్ని పరిశీలించాయి. అక్కడ ఓ బైక్, హ్యాండ్ బ్యాగ్, కెమెరా, పవర్‌బ్యాంక్, పెన్, విరిగిన గిటార్, గ్లోవ్స్, సిగరెట్స్, రక్తంతో తడిచిన వస్త్రాలు దొరికినట్లు పోలీసులు తెలిపారు.

**నిందితుల కోసం గాలింపు!** కాలువలో పడిన పంకజ్, డేనియల్ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. కానీ డిబాస్ నీటి ఉధృతికి గల్లంతయ్యారు. అక్కడి నుంచి ఎలాగోలా తప్పించుకున్న ఓ మహిళ హెూమ్‌స్టేకు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డవారిని గంగావతి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గల్లంతైన వ్యక్తి కోసం శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం గల్లంతైన బిబాష్ మృతదేహం లభ్యమైంది.

**ఇద్దరు నిందితులు అరెస్ట్?** నిందితులను పట్టుకునేందుకు ఆరు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఇద్దరిని రెస్ట్? చేసినట్లు తెలిపారు. నిందితులను మల్లేశ్, చేతన్ సాయిగా గుర్తించారు. 21 సంవత్సరాల వయస్సు గల ఇద్దరూ గంగావతి పట్టణంలోని సాయి నగరానికి చెందినవారని, మేస్త్రీలుగా పనిచేస్తున్నారని పోలీసులు వెల్లడించారు.

## లేట్‌గా చెబితే ఎలా...

(మొదటిపేజీ తరువాయి...)
పాల్గొనాల్సి ఉందన్నారు.దీంతోపాటు ముందుగా నిర్ణయించిన అధికార, అనధికార కార్యక్రమాల కారణంగా ఈ సమావేశానికి తాము హాజరుకాలేకపోతున్నామని కిషన్?రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఎప్పుడైనా ఇటువంటి సమావేశాలు నిర్వహించాలని భావిస్తే కాస్త ముందుగానే తెలియజేస్తారని ఆశిస్తున్నామన్నారు. ముఖ్యంగా బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. ఇక ముందూ చిత్తశుద్ధి, అంకితభావంతో తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తూనే ఉంటామని అన్నారు.

**విషయం ఏంటంటే?**
రాష్ట్ర ప్రాజెక్టులు, పథకాలకు నిధులు, అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ అఖిలపక్ష ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన భేటీ జరగనుంది. సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికీ భట్టి విక్రమార్క ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు.

## పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, మార్చ్ 8, రామకృష్ణాపూర్:**




క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆర్కెపి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఆఫీసర్స్ ను, మహిళా కానిస్టేబుల్ లను ఎస్సై రాజశేఖర్ ఘనంగా శాలువాలతో, పూల గుచ్చాలతో సత్కరించారు.ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం అనేది కత్తిమీదసాము లాంటిదని, ఎన్నోరకాల సవాళ్లు వస్తాయని వాటన్ని%శీ%టిని నైపుణ్యంతో అదగమిస్తూ,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ,బాధితులకు న్యాయం జరిగేలా అనునిత్యం అందుబాటులో ఉంటూ, సమర్థవంతంగా విధులను నిర్వహిస్తున్న మహిళ ఆఫీసర్స్ ను , మహిళా సిబ్బందిని సత్కరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై లలిత,రజిత, మహిళా కానిస్టేబుల్స్ స్వాతి,రమ్య శ్రీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.